RNI-TELTEL/2017/72695

23 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :293

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## అసదుద్దీన్ ఓవైసీ కూతురు వివాహానికి హాజరైన సీఎం కేసీఆర్



ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ కూతురు వివాహం హైదరాబాద్?లో అట్టహాసంగా జరిగింది. పలువురు ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు. సీఎం కేసీఆర్, మంత్రి మహముద్ అలీ సహా పలువురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మరోవైపు సీఎం కేసీఆర్?ను మంత్రి మహమూద్ అలీ దంపతులు కలిశారు. తన మనుమరాలు వివాహానికి రావాల్సిందిగా సీఎంను కోరారు.

# రణరంగంగా గాంధీభవన్



### దిగ్విజయ్ సమక్షంలో తన్నులాట
### అరుపులు, నినాదాలతో లొల్లి
### రేవంత్ పోకడలపై ఫిర్యాదులు
### కలిసి పనిచేయలేమన్న సీనియర్లు
### ఠాగూర్‌ను మార్చాలని డిమాండ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్ రణరంగంగా మారింది. నేతల అరుపులు, నినాదాలు, ధర్నాలతో రచ్చ రచ్చ అయింది. నేతల మధ్య మాట మాట పెరిగి చేతల వరకు వెళ్లింది. అధిష్ఠానం దూత, సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్ సమక్షంలోనే పలువురు నేతలు కొట్టుకోవడం గమనార్హం. గల్లాలు పట్టుకొని ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. మాజీ ఎమ్మెల్యే అనిల్‌పై ఓయూ నేతలు దాడికి యత్నించారు.

మహబూబాబాద్ జిల్లా నేతలు పరస్పరం కొట్టుకున్నారు. పార్టీలో నెలకొన్న అసంతృప్తిని చల్లార్చేందుకు అధిష్ఠానం దూత దిగ్విజయ్‌సింగ్ బుధవారం నగరానికి వచ్చారు. గురువారం గాంధీభవన్‌లో ఇరువర్గాల నేతలతో విడివిడిగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నేతలంతా ఒకేసారి గాంధీభవన్‌కు చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. గాంధీభవన్‌లో రోజంతా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రేవంతే సమస్య దిగ్విజయ్‌సింగ్‌తో భేటీలో సీనియర్ నేతలు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపైనే ప్రధానంగా ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. తమకు పార్టీలో రేవంత్‌రెడ్డే అతిపెద్ద సమస్య అని, ఆయన ఒంటెద్దు పోకడలతో ఇబ్బంది ఏర్పడుతుందని చెప్పినట్టు తెలిసింది. ఆయన నేతృత్వంలో పని చేయలేమని తేల్చిచెప్పినట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ఆయన సొంతమైనట్టు వ్యవహరిస్తున్నారని, ఏ కార్యక్రమంలోనూ, కమిటీల ఏర్పాటులోనూ తమ అభిప్రాయాలను తీసుకోవడం లేదని, ఇన్వాల్వ్ చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ప్రతి అంశంలోనూ సీనియర్ నేతలను కించపరిచేలా, అవమానించేలా వ్యవహరిస్తున్నారని, తన అనుచరులతో సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెట్టిస్తున్నారని ఫిర్యాదు చేశారు. వీటిపై స్పందించిన దిగ్విజయ్‌సింగ్..అన్నీ తాను చూసుకుంటానని, పార్టీ గెలుపు కోసం పని చేయాలని సీనియర్లకు సూచించినట్టు తెలిసింది. మాణిక్కం ఠాగూర్ అవుట్?పార్టీ పరంగా రేవంత్‌రెడ్డి ఆగడాలకు అండగా నిలుస్తున్న పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్కం ఠాగూర్ వ్యవహారశైలిపైనా

-మిగతా 2లో

## బీఆర్ఎస్ గెలిస్తే మోటర్లకు మీటర్లు పెడ్తరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాకముందు సెస్ లాభాల్లో ఉండేదని.. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక నష్టాల్లో నడుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సెస్ ఎన్నికలకు మండలానికి ఒక మంత్రిని ఇంచార్జ్‌గా పెట్టారన్నారు. 33 కోట్ల అవినీతి చేసిన వ్యక్తికే అధికార పార్టీ మళ్లీ టికెట్ ఇచ్చిందని ఆరోపించారు.

-మిగతా 2లో

## 4 లక్షల కోట్ల అప్పులు చేసి ఎవర్ని ఉద్ధరించిన్రు




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్‌కు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధిలో పోటీ పడాల్సిన 'సారు ఆయన కారు'.. అప్పులు, అత్యాచారాలు, రైతుల

-మిగతా 2లో

## ఇప్పుడు బీఆర్ఎస్ లో ఉన్నవాళ్లు ఒకప్పుడు టీడీపీలో ఒకటో తరగతి చదివినవాళ్లే

- నిన్న ఖమ్మంలో టీడీపీ శంఖారావం సభ
- చంద్రబాబు ప్రసంగం
- విమర్శలు కురిపించిన తెలంగాణ మంత్రులు
- మంత్రులు వాస్తవాలు తెలుసుకోవాలన్న కాసాని



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖమ్మంలో టీడీపీ శంఖారావం సభలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మంత్రులు ఇవాళ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి నిప్పులు చెరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మంత్రులకు కౌంటర్ ఇచ్చారు. ఖమ్మం సభతో బీఆర్ఎస్ కు అభద్రతా భావం మొదలైందని, అందుకే మంత్రులు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఉన్న నేతలందరూ ఒకప్పుడు టీడీపీలో ఒకటో తరగతి చదివినవాళ్లేనని కాసాని జ్ఞానేశ్వర్ వ్యాఖ్యానించారు. మంత్రులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. హైదరాబాదులో ఐటీ, ఇతర రంగాల అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారని కేసీఆర్ అనలేదా? వ్యాక్సిన్ల తయారీ కేంద్రంగా పేరుగాంచిన జీనోమ్ వ్యాలీకి రూపకల్పన చేసింది చంద్రబాబేనని మంత్రి కేటీఆర్ అసెంబ్లీ సాక్షిగా అనలేదా? అని జ్ఞానేశ్వర్ ప్రశ్నించారు. ఖమ్మం సభలో చంద్రబాబు వ్యాఖ్యల్లో తప్పుబట్టడానికేమీ లేదని స్పష్టం చేశారు. మంత్రులు హరీశ్ తదితరులు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని,

-మిగతా 2లో



## కరోనా పరీక్షల సంఖ్య మరింత పెంచండి

- భారత్ లో బీఎఫ్-7 వేరియంట్
- ప్రధాని మోదీ అధ్యక్షతన అత్యున్నతస్థాయి సమీక్ష
- వర్చువల్ గా హాజరైన అమిత్ షా, మన్సుఖ్ మాండవీయ
- కొత్త వేరియంట్ ను ఎదుర్కొనడంపై మోదీ దిశానిర్దేశం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :కరోనా వైరస్ కొత్త వేరియంట్ ఒమిక్రాన్ బీఎఫ్-7 వ్యాప్తి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నేడు అత్యున్నతస్థాయి సమావేశం జరిగింది. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, హోంమంత్రి అమిత్ షా వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. దేశంలో కరోనా పరిస్థితి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. కొత్త వేరియంట్ వ్యాపించకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, కరోనా పరీక్షల సంఖ్య మరింత పెంచాలని అన్నారు. కరోనా కేసుల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ (జన్యు క్రమాల విశ్లేషణ) చేయించాలని నిర్దేశించారు. కరోనా వ్యాక్సిన్ ప్రికాషన్ డోసులను ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్రాల ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రుల్లో పడకలు, మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన మందులు, ధరలపై పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని ప్రజలకు సూచించారు. కొత్త వేరియంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## 1.85 లక్షల కోట్లతో నాబార్డ్ రుణ ప్రణాళిక

- వ్యవసాయానికి 1.12 లక్షల కోట్లు
- యాంత్రీకరణను ప్రోత్సహించండి
- ఆయిల్‌పాం రైతులకు రుణాలివ్వండి
- ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు వస్తున్నాయి
- యువ పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించండి
- నాబార్డ్‌కు మంత్రి హరీశ్ వినతి




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వచ్చే ఆర్థిక సంవత్సరం (2023-24)లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.12 లక్షల కోట్ల రుణాలు ఇచ్చేలా జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) ప్రణాళిక రూపొందించింది. ఇందులో పంట రుణాలుగా రూ. 73,437 కోట్లు, అనుబంధ రంగాలకు టర్మ్‌లోన్ కింద రూ.39,326 కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఇక మొత్తంగా అన్ని రంగాలకు కలిపి రూ.1.85 లక్షల కోట్లతో వార్షిక రుణ ప్రణాళికను ప్రకటించింది. ఈ ప్రణాళికను గురువారం నగరంలోని

-మిగతా 2లో

## తెలంగాణ ప్రభుత్వానికి ఎన్జీటీ షాక్..

### రూ. 900 కోట్ల జరిమానా విధింపు




- అనుమతులు లేకుండా డిండి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారన్న ఎన్జీటీ
- నిర్మాణ వ్యయంలో 1.5 శాతం జరిమానా విధింపు
- గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోలేదని ఆగ్రహం

-మిగతా 2లో

## విద్యాసంస్థల్లో సేఫ్టీ క్లబ్‌లు!

### కమిటీల్లో కెప్టెన్, వైస్ కెప్టెన్, సభ్యులు
### విద్యాశాఖ మంత్రి సబిత సమీక్ష
### త్వరలోనే మార్గదర్శకాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలోని అన్ని వి ద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం సేఫ్టీ క్లబ్‌లు ఏర్పాటు చేయనున్నది. అందులోభాగంగా ప్రభుత్వ, ప్రైవేట్, అటానమస్ విద్యాసంస్థల్లో ప్రత్యేక కమిటీలను

-మిగతా 2లో


## దేశ రాజకీయాల్లో భీష్ముడు కాకా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశ రాజకీయాలలో కాకా వెంకట స్వామి భీష్ముడని గవర్నర్ తమిళిసై అన్నారు. కాకా అంబేద్కర్ ఇన్ స్టిట్యూట్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాకా పేదల

-మిగతా 2లో

## తాజ్ మహల్ చూడాలంటే కోవిడ్ టెస్టు కంపల్సరీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చైనాతో పాటు ఇతర దేశాలలో కోవిడ్ కేసుల పెరుగుదలతో కేంద్రం ప్రభుత్వం అప్రమ త్తమైంది. దేశంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాల్లో కోవిడ్ నిబంధనలు మళ్లీ అమలు చేసేందుకు

-మిగతా 2లో

# తాజ్ మహల్ చూడాలంటే కోవిడ్ టెస్టు కంపల్సరీ

-మొదటి పేజి తరువాయి

సిద్ధమైంది. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను చూసేందుకు వచ్చే సందర్శకులకు.. కరోనా టెస్టు తప్పనిసరిగా చేయాలని ఆరోగ్యశాఖ ప్రకటించింది. కేంద్రం ఆదేశాల మేరకు ఇకపై కరోనా టెస్ట్ నెగిటివ్ వచ్చిన వారికి మాత్రమే తాజ్ మహల్ చూసేందుకు అనుమతి ఇవ్వనున్నారు. దేశ, విదేశాల నుంచి తాజ్ మహల్ చూసేందుకు పర్యాటకులు నిత్యం వేల సంఖ్యలో వస్తుంటారు. ఫలితంగా కరోనా వ్యాప్తి వేగంగా జరిగే అవకాశముండటంతో ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి ఎన్జీటీ షాక్..

-మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వానికి నేష నల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) షాక్ ఇచ్చింది. డిండి, పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పర్యావ రణ అనుమ తులు లేకుండా నిర్మిస్తు న్నారంటూ రూ. 900 కోట్ల జరిమానాను విధించింది. నిర్మాణాలను నిలిపివేయాలంటూ గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. మొత్తం నిర్మాణ వ్యయంలో 1.5 శాతం జరిమానాను విధిస్తూ నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ చెన్నై బెంచ్ తీర్పును వెలువరించింది. పర్యావరణ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారని కోస్గి వెంకటయ్య అనే వ్యక్తి ఎన్జీటీలో పిటిషన్ వేశారు. దీంతో పాటు ఏపీ ప్రభుత్వం, కర్నూలుకు చెందిన చంద్రమౌళేశ్వర రెడ్డి అనుబంధ పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఎన్జీటీ తెలంగాణ ప్రభుత్వానికి జరిమానా విధించింది. పర్యావరణ అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టిన పట్టిసీమ, పురుషోత్తపట్నం వ్యవహారంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తున్నామని చెప్పారు.

# దేశ రాజకీయాల్లో భీష్ముడు కాకా

-మొదటి పేజి తరువాయి

కోసం ఎంతో కృషి చేశారని.. ప్రజలతో మమేకమై వారి అభ్యున్నతికి శ్రమించారని చెప్పారు. వెంకటస్వామి స్ఫూర్తిదాయకమైన లీడర్ అని కొనియాడారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయమన్నారు. ఇన్సిటిట్యూషన్ కోసం డోనేషన్స్ తీసుకోకపోవడం గొప్ప విషయమన్నారు. అంబేద్కర్ ఇన్సిటిట్యూషన్ లో చాలా మంది స్టూడెంట్స్ మంచి ర్యాంకులు తెచ్చుకున్నారని గవర్నర్ అభినందించారు. అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకుసాగాలని సూచించారు. తల్లిదండ్రుల వల్లే విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకుంటారని..వారిని మర్చిపోవొద్దని సూచించారు. సరోజా వివేక్ కాలేజ్?ను అద్భుతంగా నడిపిస్తున్నారని చెప్పారు. తెలంగాణ అప్పుడే పుట్టిన బిడ్డ లాంటిదని.. గైనకాలజిస్ట్ ను అయిన తనకు పుట్టిన బిడ్డను ఎలా చూసుకోవాలో తెలుసని చెప్పారు.

# 4 లక్షల కోట్ల అప్పులు చేసి ఎవర్ని ఉద్ధరించిన్రు

-మొదటి పేజి తరువాయి

ఆత్మహత్యలు, మానవ అక్రమ రవాణాలో పోటీ పడుతోందని ఆమె ఆరోపించారు. 16వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని.. 8 ఏండ్లలో 4 లక్షల కోట్ల అప్పులు చేసి ఎవరిని ఉద్ధరించారు అని ప్రశ్నించారు. రెండేండ్లలోనే మీరు చేసిన లక్ష కోట్ల అప్పు ఎక్కడ పోయిందని ఆమె అన్నారు. తెచ్చిన అప్పులు దొర ఖజానా దాటి బయటకు రావని విమర్శించారు. కల్వకుంట్ల కమీషన్ రావు ధనదాహం తీరదంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే.. 4లక్షల కోట్ల అప్పులతో ఏ ఇంటికైనా 4లక్షల ప్రయోజనం జరిగిందా? తెచ్చిన అప్పులతో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చారా? రైతుల రుణమాఫీ చేశారా? డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టారా? కనీసం పెన్షన్లకైనా ఇచ్చారా? అంటూ వైఎస్ షర్మిల ప్రశ్నలు సంధించారు. బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. ఎనిమిదేండ్లుగా కేసీఆర్ అండ్ కో కోసం చేస్తున్న అప్పులు తడిసి మోపెడై రాష్ట్ర ప్రజల నెత్తిన గుదిబండగా మారాయన్నారు. తెచ్చిన అప్పులతో పాటు పెట్టిన మొత్తం ఖర్చు పై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని YSR తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తోందని షర్మిల స్పష్టం చేశారు.

# రణరంగంగా గాంధీభవన్

-మొదటి పేజి తరువాయి

సీనియర్లు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆయన అండతోనే రేవంత్‌రెడ్డి మరింత రెచ్చిపోతున్నారని చెప్పినట్లు తెలిసింది. రాష్ట్రంలో జరిగే పరిణామాలను, అసంతృప్తిని అధిష్ఠానానికి చేరకుండా ఠాగూర్ అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా పార్టీ బాధ్యతల నుంచి మాణిక్కం ఠాగూర్‌ను తప్పించాలని సీనియర్ నేతలు డిమాండ్ చేసినట్టు తెలిసింది. త్వరలోనే ఆయన్ను మారుస్తామని దిగ్విజయ్ హామీ ఇచ్చినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

# టీడీపీ వాళ్లమన్నరు.. బాధతో రాజీనామా చేసినా: సీతక్క



వలసవాదులు అన్నందుకే ఆవేదనతోనే రాజీనామా చేశానన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క. తమను వలసవాదులు అన్నవాళ్లు కూడా బయటి నుంచి వచ్చిన వాళ్లేనని కామెంట్ చేశారు. ఇగోలు పక్కన పెట్టి అందరు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. తాను రేవంత్ మనిషిని అయితే సీఎల్పీ నేత చెప్పిన పనులు చేయలేదా అని సీతక్క ప్రశ్నించారు. వలస వాదులని అనకుండా తమ పనితీరుపై మాట్లాడాలన్నారు. పార్టీ ఏది చెబితే అది చేస్తానన్నారు. ఏమైనా తప్పు చేస్తే తనపై కఠిన చర్యలు తీసుకోవాలి కానీ పదే పదే వలసవాదులని అనొద్దని అన్నారు. దిగ్విజయ్ సింగ్ సమావేశం తర్వాత కాంగ్రెస్ లో సమస్యలన్నీ సెట్ అవుతాయన్నారు. దిగ్విజయ్ సింగ్ తో మాట్లాడిన అంశాలను మీడియాకు చెప్పలేనన్నారు. తాము నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలమని...తమ దగ్గర టీడీపీ ప్రస్తావన అనవసరమని ఆమె అన్నారు.

# 1.85 లక్షల కోట్లతో నాబార్డ్ రుణ ప్రణాళిక

-మొదటి పేజి తరువాయి

ఓ హోటల్‌లో ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ విడుదల చేశారు. గత ఏడాది నాబార్డ్ వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.01 లక్షల కోట్లు రుణ లక్ష్యంగా పెట్టుకోగా ఈ ఏడాది దానిని రూ.1.12 లక్షల కోట్లకు పెంచింది. గత ఏడాదితో పోల్చితే వ్యవసాయానికి రూ. 19,070 కోట్లు అధికంగా రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది.

**ఆయిల్‌పాం సాగును ప్రోత్సహించండి**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో రైతులకు ఆయిల్‌పాం సాగు కోసం రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆర్థికమంత్రి హరీశ్‌రావు నాబార్డ్‌ను కోరారు. నాబార్డ్ వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పాంను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని సాగు చేస్తున్నదని, ఇందుకు సంబంధించి రైతులను ప్రోత్సహించేందుకు విరివిగా రుణాలు ఇవ్వాలని చెప్పారు. రాష్ట్రంలో వరిసాగు భారీగా పెరుగుతున్నదని, అదే సమయంలో కూలీల సమస్య వేధిస్తున్నదని దీంతో రైతుకు పెట్టుబడి భారం అధికమవుతున్నదని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు వరిసాగులో నాట్లు వేసేందుకు యాంత్రీకరణను ప్రోత్సహించి యంత్రాలను అందించాలని కోరారు. దీంతోపాటు ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు ఇవ్వాలని నాబార్డ్‌ను కోరారు. ఇది పారిశ్రామికవేత్తలతోపాటు రైతులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 'ఇప్పటికే అనేక పథకాలకు రుణ సహాయం చేసిన నాబార్డ్ ముందు సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టుకు సంబంధించి రుణ ప్రతిపాదన కూడా పెట్టామని, దీనికి తొందరగా అనుమతి ఇవ్వాలని నాబార్డ్ సీజీఎం సుశీల చింతలను కోరుతున్నాను. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే

సంగారెడ్డి జిల్లా ప్రాంతంలోని రైతులకు ఎంతో మేలు జరుగుతుంది' అని చెప్పారు. నాబార్డ్ సహకారంతో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. కాళేశ్వరం, చెక్ డ్యాంల నిర్మాణం, మైక్రో ఇరిగేషన్, గోదాముల నిర్మాణం ఇలా పలు కార్యక్రమాలకు నాబార్డ్ రుణాలు అందించి సహకరించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో

ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, నాబార్డ్ సీజీఎం సుశీల చింతల, నాబార్డ్ జీఎం సెల్వన్, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ దేబాశీష్ మిత్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలిస్తే మోటర్లకు మీటర్లు పెడ్తరు

-మొదటి పేజి తరువాయి

తండ్రి సహకారంతో ఏర్పాటు చేసిన సంస్థకి ఎమ్మెల్యే రమేష్ తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు. పైసలు పంచి, అడ్డదారుల్లో గెలవాలని టీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. బీజేపి అంటే కేసీఆర్, కేటీఆర్?కి భయమని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ అంటే బందీ పోట్ల రాష్ట్ర సమితి అన్నారు. రాష్ట్రంలో బీజేపీ గెలవగానే..టీఆర్ఎస్ అక్రమాలను వెలికితీస్తామని చెప్పారు. కాంట్రాక్టర్ల కోసమే టెండర్ల ప్రక్రియ జరుగుతోందని ఆరోపించారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకోవడం మానేశాడని.. అందుకే డిప్రెషన్?లో వెళ్లి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ గెలిస్తే విద్యుత్ మోటర్లకి

మీటర్లు పెడుతారని బండి సంజయ్ అన్నారు. వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి విస్మరించారని విమర్శించారు. వేములవాడ అభివృద్ధిపై ప్రజలు ఆలోచించాలని సూచించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వెంటిలేటర్ పై ఉందన్నారు. డ్రగ్స్ కేసులో కేటీఆర్ దోస్తులే ఉన్నారని అన్నారు.

# విద్యాసంస్థల్లో సేఫ్టీ క్లబ్‌లు!

-మొదటి పేజి తరువాయి

నియమించనున్నది. శాంతిభద్రతలు, ట్రాఫిక్, సైబర్ నేరాలు, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాలు తదితర అంశాలపై ఈ కమిటీలు దృష్టిసారిస్తాయి. గురువారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలిలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. డీజీపీ మహేందర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, పోలీస్ ఉన్నతాధికారులు, వర్సిటీల వీసీలతో సమావేశమయ్యారు.

విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో వివిధ కోర్సులు చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భద్రత కూడా కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు తదితర అంశాలపై అవగాహన కల్పించడం, వాటిని కట్టడి చేయడంలాంటి అంశాలపై సమావేశంలో చర్చించామని తెలిపారు. త్వరలోనే విద్యాశాఖ మంత్రి నేతృత్వంలో మరో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం ఆదేశాలతో మార్గదర్శకాలను విడుదల చేస్తామని వివరించారు.

**సేఫ్టీక్లబ్‌ల రూపం**

ప్రతి క్లబ్‌లో కెప్టెన్, వైస్ కెప్టెన్‌తోపాటు ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉంటారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో మూడు కమిటీలు పర్యవేక్షిస్తాయి. టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్‌లలో ఒకరు కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. పేరెంట్స్ కమిటీ, లోకల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో సభ్యులుగా ఉంటారు

# మహబూబ్‌నగర్‌లో వెయ్యి పడకల ఆస్పత్రికి హరీష్‌రావు శంకుస్థాపన



కాంగ్రెస్?లో ఎంతో మంది జాతీయ నాయకులు ఉన్నా పాలమూరు జిల్లాకు చేసింది శూన్యమని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. 8 ఏళ్లలో 12 మెడికల్ కళాశాలల ఏర్పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతోనే సాధ్యమయ్యిందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్?లో వెయ్యి పడకల ఆధునిక ఆస్పత్రికి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. నర్సింగ్ కళాశాలకు రూ.50 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. పాలమూరు జిల్లాలో క్యాథలాబ్, క్యాన్సర్ విభాగాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాకు బీఎస్సీ పారమెడికల్ కళాశాల మంజూరు చేసి 6 కోర్సులకు ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభిస్తామని మంత్రి హరీష్ రావు చెప్పారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని పీహెచ్?సీల్లో 969 వైద్యులకు పోస్టింగులు ఇస్తామన్నారు. అలాగే.. జనరల్ ఆస్పత్రి, బోధనాస్పత్రిలో 1146 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని హరీష్ పేర్కొన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని ఆయన అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. కేంద్రంలో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర వహిస్తుందన్నారు. తెలంగాణ పై కేంద్రానికి ప్రేమ ఉంటే కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వకుండా బీజేపీ మోసం చేస్తోందని ఆయన ఫైర్ అయ్యారు.

# బీఆర్ఎస్ ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా ఒక చర్చ మొదలైంది: ఎమ్మెల్సీ కవిత

- బీఆర్ఎస్ లో చేరుతామని ఎంతో మంది కోరుతున్నారన్న కవిత
- కేసీఆర్ ఏ కార్యక్రమాన్ని చేపట్టినా పేద ప్రజల సంక్షేమం కోసమేనని వ్యాఖ్య
- నిజామాబాద్ ను అద్భుత నగరంగా తీర్చి దిద్దుతామన్న కవిత



ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పని చేసినా, ఏ కార్యక్రమాన్ని చేపట్టినా పేద ప్రజల సంక్షేమం కోసమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లికి రూ. లక్షా 116 సాయం చేస్తున్నారని... దేశంలో ఎక్కడైనా ఇలాంటి పథకం ఉందా? అని ప్రశ్నించారు. గతంలో కరెంటు లేక ఎన్నో బాధలు పడ్డామని... అప్పుడు కరెంటు వస్తే వార్త, ఇప్పుడు కరెంటు పోతే వార్త అని చెప్పారు. నిజామాబాద్ లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులను ఈరోజు కవిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గణేశ్ గుప్తా, జీవన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

నిజామాబాద్ ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని కవిత అన్నారు. నగరంలో ఉన్న పాత భవనాలను కూల్చేస్తామని చెప్పారు. పాత కలెక్టరేట్ ప్రదేశంలో కళాభారతిని, మైనార్టీలకు హజ్ హౌస్ ను నిర్మిస్తామని తెలిపారు. పాత బస్టాండ్ ను తొలగించి రైల్వే స్టేషన్ దగ్గర కొత్త బస్టాండ్ ను నిర్మిస్తామని చెప్పారు. నగరంలో నలుమూలలా వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.బీఆర్ఎస్ ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, మంచి స్పందన వస్తోందని కవిత అన్నారు. బీఆర్ఎస్ లో చేరుతామని ఎంతో మంది కోరుతున్నారని చెప్పారు. తెలంగాణ పుత్రుడు కేసీఆర్ దేశ వ్యాప్తంగా విప్లవాత్మక కార్యక్రమాలను చేపట్టే అవకాశం కనపడుతోందని అన్నారు.

# ఇప్పుడు బీఆర్ఎస్ లో ఉన్నవాళ్లు ఒకప్పుడు టీడీపీలో ఒకటో తరగతి చదివినవాళ్లే

-మొదటి పేజి తరువాయి

ఆ వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామని తెలిపారు. ఇక ఖమ్మం సభతో టీడీపీ జైత్రయాత్ర షురూ అయిందని, రాబోయే ఎన్నికల్లో జనం ఎవరి వైపు నిలుస్తారో స్పష్టమైందని కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 119 స్థానాల్లో టీడీపీ పోటీ చేస్తుందని అన్నారు. హరీశ్ రావు ఎక్కడ సభ పెట్టమంటే అక్కడ సభ పెడతామని సవాల్ విసిరారు. ఇప్పుడు బీఆర్ఎస్ పరాయి పార్టీ అయిపోయిందని, టీడీపీయే లోకల్ అని పేర్కొన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
23 డిసెంబర్ 2022
www.subhatelangana.in



# క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్...

## పేద విద్యార్థులకు క్రిస్మస్ కానుకగా వరల్డ్ విజియన్ సంస్థ ప్రతినిధులతో కలిసి బహుమతులు పంపిణీ...




**(మీర్పేట్ హెచ్ బీ కాలనీ/శుభ తెలంగాణ/22డిసెంబర్)**మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు కైలాసగిరి, రాజీవ్ నగర్ కాలనీలలో నివాసం ఉంటున్న వరల్డ్ విజీయాన్ స్పాన్సర్స్ పేద విద్యార్థులకు క్రిస్మస్ కానుకగా వరల్డ్ విజియన్ సంస్థ ప్రతినిధులతో కలిసి బహుమతులు పంపిణీ చేసిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ యొక్క వరల్డ్ విజియన్ సంస్థ ద్వారా గతం నుండి ఇప్పటివరకు కూడా ఎన్నో సహాయాలు పేద విద్యార్థులకు పేద కుటుంబాలకు మరి ముఖ్యంగా కరోనా సమయంలోను ఆహార ధాన్యాలు పేదలకు అందజేశారు.ఇకముందు కూడా పేద పిల్లల చదువులకు భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఈ యొక్క సంస్థ సహాయ సహకారాలు అందుతాయని ఆశిస్తూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇలాంటి కార్యక్రమాలకు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వరల్డ్ విజియాన్ హైదారాబాద్ మేనేజర్ దీపక్ కుమార్ నాయక్, కో- ఆర్డినేటర్ అరుణ జ్యోతి, చిన్న బాబు, శ్యామ్, స్వరూప, మాధవి, లావణ్య, స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, కొయ్యడ జయపాల్, భూపతి అశోక్, సాయి కుమార్, కత్తుల రాజ్ కుమార్, విద్యాసాగర్, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, పర్వీన్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# భాష్యంలో ఘనంగా ఎడ్యు ఎక్స్పో వేడుకలు, గణిత దినోత్సవ సంబరాలు...

**(కాప్రా/శుభ తెలంగాణ/22డిసెంబర్)** భాష్యం ఎస్ రావు నగర్ లో గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్ఎఫ్సీ జనరల్ మేనేజర్ జేకే రౌత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు.జెకెరౌత్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వైజ్ఞానిక విలువలను కూడా చాలా బాగుందని పాఠశాల అధ్యాపక సిబ్బందిని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లైండ్ మాన్ స్టిక్, సెన్సార్ కార్,ట్యాంక్ ఫుల్ ఇండికేటర్, నాచురల్ మెథడ్ వాటర్ ప్యూరిఫికేషన్,ఫైర్ అలారం, రోబోటిక్ కార్,పెట్రోల్ ఫైర్,గుండె,ఊపిరితిత్తులు,కిడ్నీ, బ్రెయిన్ వంటి పని చేస్తున్నటువంటి నమూనాలు అబ్బురపరిచాయి.వీటితోపాటు తెలుగు సాంస్కృతిక వైభవాన్ని తెలియపరుస్తూ చేసినటువంటి ప్రదర్శన మరియు జాతీయ సమైక్యత యొక్క ఆవిష్కరణను తెలియజేస్తూ గీసిన భారతదేశ పటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడిఓ మార్కండేయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినటువంటి విద్యార్థులను ప్రిన్సిపల్ అమరేశ్వర రావుని,బోధన,బోధనేతర సిబ్బందిని అభినందించారు.



# జహీరాబాద్ పట్టణానికి చెందిన మైనారిటీ యువత బీఎస్పీ లో చేరిక....




**(జహీరాబాద్/శుభ తెలంగాణ/ 22డిసెంబర్)** బహుజన్ సమాజ్ పార్టీ జహీరాబాద్ పార్టీ కార్యాలయంలో పలు కాలనీలకు చెందిన పట్టణ మైనారిటీ యువకులు కాంగ్రెస్ టిఆర్ఎస్ ఇతర పార్టీల నుండి బీఎస్పీ పార్టీలోకి రాష్ట్ర

- గ్రామ గ్రామాన నీలి జెండా పాతుతం'
- 'ఏనుగు ఎక్కి అసెంబ్లీకి పోతాం '
- రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సిద్దు రావణ్.

కార్యవర్గ సభ్యులు సిద్ధూ రావణ్ నీలి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ లో చేరిన వారు అతిక్ ముజామిన్ ఎండి గౌసోదిన్ ఇబ్రహీం ఆదిల్ ఆది తదితరులు ఈ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలన్న రైతులకు న్యాయం జరగాలన్న అన్ని సమస్యలు పరిష్కారం కావాలన్నా కేవలం బిఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో సాధ్యమని పెద్ద ఎత్తున యువకులు చేరుతున్నారు రాబోయే రోజులలో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నీలి జెండా ఎగరేస్తాం ప్రతి గుండెను తడతాం ఎట్టి పరిస్థితుల్లో ఏనుగెక్కి వెళ్ళేది ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్

కార్యకర్తలు నాయకులు జిల్లా ఇంఛార్జి బాబు రావు, జుబేర్, యాబా అబ్దుల్లా, ముబీన్ యాదగిరి, మహేష్ కురుమ, నరేష్ ముదిరాజ్, తదితరాలు పాల్గోన్నారు.

# పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ.

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఉచిత కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ ఎంపీపీ కవిత విజయ్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పదిమంది గర్భిణీ మహిళలకు పౌష్టికమైన ఆహారంతో కూడిన కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కవిత విజయ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మంచి ఆలోచన చేసి తల్లి గర్భంలో ఉన్న శిశువుకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని పుట్టబోయే బిడ్డ బలంగా ఉండాలని తల్లికి బిడ్డకు పౌష్టికమైన ఆహారం అందించినట్లయితే తల్లి బిడ్డలని ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని, ఆలోచన చేసి ఈ పథకాన్ని చేపట్టారని వారు అన్నారు. సందర్భంగా జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల యొక్క ఆరోగ్య జీవన విధానాన్ని మెరుగుపరచడానికి మరియు ఆరోగ్య వైద్య విషయంలో గర్భిణీ మహిళలకు కేసీఆర్ కిట్టు మరియు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు పథకాలు ప్రవేశపెట్టి గర్భిణీ మహిళలకు పుట్టబోయే బిడ్డలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పౌష్టిక మైన ఆహారం అందజేసినట్లయితే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని ఉద్దేశంతోనే కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ పథకాన్ని ప్రారంభించారు.

పేదల పాలిట కెసిఆర్ ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని మళ్లీ ప్రజలు కెసిఆర్ ప్రభుత్వం తెచ్చుకోవాలని భారతదేశ పాలనను కూడా చేపట్టి దేశాన్ని పూర్తిస్థాయిలో చక్కదిద్దుతాననే ఆశయంతో బిఆర్ఎస్ పార్టీ స్థాపించారని దేశ ప్రజల యొక్క జీవితలను మారుస్తానని ఉద్దేశంతో దేశాన్ని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సస్యశ్యామలంగా చేసి తీరుతారని కావున మనం దేశ ప్రధాని మంత్రిగా గెలిపించుకున్నట్లయిటే దేశ ప్రజల యొక్క జీవన విధానాన్ని నిరుపేదరికాన్ని లేకుండా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి దిశలో నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్తాడని వారు అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో, పిట్లం వైద్యులు డాక్టర్ శివకుమార్, మరియు డాక్టర్ రోహిత్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...





**కుత్బుల్లాపూర్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన మున్సిపల్ బీజేపీ కార్యవర్గ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎప్పటికపుడు ఎండగట్టాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయవలసిందిగా మున్సిపాలిటీ నాయకత్వానికి సూచించారు.

దుండిగల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

దుండిగల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు గండి మైసమ్మ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి బిజెపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చి రెడ్డి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాము గౌడ్, నాయకులు కృష్ణా రెడ్డి, దాసరి శ్యామ్ రావ్, ఆకుల విజయ్, జిల్లా నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

- ఇన్స్పెక్టర్ కొల సత్యనారాయణ





**ఎల్బీనగర్ :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూన్న హెంగార్డు గురువారం రోజున లింగాల నర్సింహా రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించి శాలువాతో సన్మానించిన వనస్థలిపురం ఇన్స్పెక్టర్ కోల సత్యనారాయణ.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# ప్రైమరీ స్కూల్ లో ఘనంగా గణిత దినోత్సవం




**రాయికొడ్.** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల రాయికొడ్ లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ గణితంలో చేసిన కృషికి గుర్తింపుగా మనందరం జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటాము అని ఆయన అన్నారు. పిల్లలు గణితంలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలలో ఉండాలని ఆయన కోరారు. గణిత దినోత్సవం సందర్భంగా పిల్లలు అనేక గణిత మాడ్యుల్స్ తయారు చేసి తోటి విద్యార్థులందరికీ వివరించారు. ఆనంతరం మంచి ప్రతిభ కనబరిచి న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో ఉపాద్యాయులు సుధాకర్, శివకుమార్, శ్రావణి, తులసి,సుధ , విద్యార్థుల తల్లదండ్రులు తదతరులు పాల్గొన్నారు

# రెడ్యానాయక్ కు పరామర్శించిన సంకీస బీఆర్ఎస్ నాయకులు.



ఇటీవల మోకాలి ఆపరేషన్ చేయించుకున్న డోర్నకల్ నియోజక వర్గం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఉగ్గంపల్లి గ్రామంలో తన స్వగృహంలో కలిసి పరామర్శించిన సంకీస గ్రామం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు కోరని సంతోష్, సీనియర్ నాయకులు పోగుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
23 డిసెంబర్ 2022
www.subhatelangana.in



## పాల్వంచలో సెమీ క్రిస్మస్ వేడుకలు

- ముఖ్య అతిథిగా బ్రహ్మకుమారి పద్మజ , కెటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ , పాస్టర్ రెవరెండ్ శ్రీనివాస్ పాల్
- సర్వమతాల సారాంశం ఒక్కటే - బ్రహ్మకుమారి పద్మజ





**పాల్వంచ:** భద్రాద్రి జిల్లా పాల్వంచ పట్టణంలో క్రిసోలైట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన పాల్వంచ శాఖ బ్రహ్మకుమారి పద్మజ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.
మతాలు వేరైనా మార్గాలు వేరైనా
చేరాల్సిన గమ్యం ఒక్కటేనని,
సర్వమతాల సారాంశం ఒక్కటేనని అన్నారు. క్రైస్తవులు గాడ్ ఈజ్ లైట్ అని, ముస్లింలు అల్లా నూర్ అని, హిందువులు భగవంతుడు జ్యోతి స్వరూపుడనీ దేవాలయాల్లో దీపాలు వెలిగిస్తారు. సర్వ ఆత్మలకు తండ్రి ఒక్కరే కావున మనమందరం సోదరి సోదరులుగా భావిస్తూ ఆత్మ జ్ఞానాన్ని తెలుసుకోవడం వల్ల జీవితంలో ఎన్నో సమస్యలకు సమాధానం దొరుకుతుందని అమే అన్నారు. మరో
ముఖ్య అతిథిగా విచ్చేసిన కెటిపిఎస్ సిఈ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.
పాస్టర్లు రెవరెండ్ శ్రీనివాస్ పాల్ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలుపుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని గురించి వివరించారు. పాస్టర్ జ్ఞాన్ రాజ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ప్రిన్స్ పాల్ క్రిసొలైట్ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సర్వమతాల సంక్షేమమే కెసిఆర్ ధ్యేయం

- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ బట్టల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని యెరూషలేము బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవ సోదర,సోదరిమణులకు కేక్ కట్ చేసి,క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రా పాలకులు క్రిస్మస్ పండుగను విస్మరిస్తే రాష్ట్రం సాధించుకుని సర్వమతాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు.యేసు ప్రభువు చూపిన మార్గంలో సర్వ లోకం నడుస్తుందని ఆ దేవదేవుని ఆశీస్సులతోనే సమాజం ముందుకు నడుస్తుందని చీఫ్ విప్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని మతాలను గౌరవించుకుని అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయా మతాల పేదలకు ప్రభుత్వం ద్వారా ఉచిత కానుకలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనేక పలు జఠిలనమైన సమస్యలకు ప్రార్ధన పరిష్కారం చూపుతుందని,ప్రార్ధనకు చాలా గొప్ప మహత్యం ఉందని ఆయన అన్నారు.శాసన మండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,నేడు తెలంగాణ రాష్ట్రం ఇంత అద్భుతంగా అభివృద్ధి చెందడానికి కారణం అన్ని మతాల చొరవయేనని ఎమ్మెల్సీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను అధికారికంగా నిర్వహించి పేద క్రైస్తవులకు బట్టలను కూడా పంపిణీ చేసి గౌరవించుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు,రెవెన్యూ అధికారులు,పలు చర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనమే ప్రకృతికి పునాది మెట్లు

### మొక్క నాటిన ఎస్సై శ్రీకాంత్

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్ర పల్లి గ్రామ నివాసి సారగాని శ్రీకాంత్ హైదరాబాదులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. స్వగ్రామమైన గుండ్రపల్లి గ్రామానికి అతను విచ్చేయగా ఎంతో గొప్ప చదువు చదివి ఎస్సైగా కొలువు సంపాదించిన శ్రీకాంత్ తో వన ప్రేమికుడు సమ్మయ్య మొక్కలు నాటించాలని పోచమ్మ గుడి ఆవరణలో వారి చేతుల మీదుగా మామిడి, మర్రి, నిద్ర గన్నేర్, తంగేడు, బహు గుణ పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో లావుడియ రమేష్,సమత , పట్ల కరుణాకర్ స్కూల్ అసిస్టెంట్ , సంఘ ని వెంకన్న, రాజేష్ పాల్గొన్నారు.

# అసమర్ధపు నాయకత్వం

- డీసీసీ అధ్యక్షులు పోడేం వీరయ్య ఉద్దరించింది ఏమి లేదు - పెటేటీ నరసింహారావు,గురజాల గోపి
- పోధెంవీరయ్య తప్పును ఎత్తి చూపితే పదవులు తీసి వేస్తారా - డాక్టర్ శంకర్ నాయక్, ధల్ సింగ్ నాయక్
- ప్రస్తుత డిసిసి నాయకత్వం వల్ల జిల్లాలో గెలిచే ఐదు సీట్లు ఓడిపోతారు - హరిబాబు,భీముడు,
- మండల పదవువులు తీస్తే ఊరుకునేది లేదు - చెన్నకేశవరెడ్డి



**అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో పెటేటి నరసింహారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు నరసింహారావు, గురజాల గోపి మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులుగా వీరయ్య అసమర్ధుడని మొదటి సారి డీసిసి గా బాధ్యతలు తీసుకున్నాక అసలు జిల్లా కమిటీ వేశారా అని, ఒకవేల వేస్తే ఎక్కడ వేశారు చూపించండి అని ప్రకటన చేసారు. మి యొక్క సమర్ధతను ఎత్తి చూపిస్తే పదవులు తీసి వేస్తావా అసలు నికు ఈ జిల్లా పైన అసలు అవగాహన ఉందా అని వాళ్ళు మండిపడ్డారు.అతను ములుగు జిల్లా నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు తో గెలిచడని. కేవలం ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఆదరించి గెలిపించారు తప్ప నీ ముఖం చూసి కాదు అని అవహేలన చేశారు. మేము గత 40 సంత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని మా కన్నతల్లి గా చూసుకుంటూ పార్టీకి కట్టుబడి పనిచేసుకుంటూ వెళుతున్నాం అని. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అతను ఒక డిసిసి హోదా లో ఉండి ప్రతి నియోజకవర్గంలో వర్గాలను ప్రోస్తావిస్తు న్నడని. కష్టపడి పని చేసే వారి పదవులు ఎందుకు తీసివేస్తున్నవో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అతను తన వర్గియ్యులతో ప్రెస్ మిట్ పెట్టించి మమ్మల్ని విమర్శిస్తే మేము ఊరుకోమని. ముందు నీవు నీ నాయకత్వం మార్చుకోని ప్రతి నియోజకవర్గంలో తిరుగి ఎవరు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారో తెలుసుకోవాలని హెచ్చరించారు. ఎవరో చెప్పినట్టు చేస్తే అతను డిసిసి అధ్యక్షులుగా ఉండటం దండగని, నాయకులందరినీ సమన్వయం చేసి ఒక్క తాటి మీద నడిపించడం నాయకత్వం అంటారని మూడు సార్లు యంఎల్ఏ గెలవడం ముఖ్యం కాదు అని. డిసిసి బాధ్యతలు సక్రమముగా చేయాలి చాతా కాకపోతే పార్టీకి కట్టుబడి ఉన్న వారికి లేదా పార్టీని కాపాడుకుంటూ ప్రజల్లో ఉండే వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు ఇలానే నిరంకుశ పాలన చేస్తే జిల్లాలో గెలిచే ఐదు సీట్లు కుడా ఓడిపోవడం ఖాయమని. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచు కోట అని అన్నారు.
ఈ కార్యక్రమములో భారీగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్లో పని అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపన

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ :**ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పలు కాలనీలలో కోటి 56 లక్షలు మొత్తం వ్యయంతో శంకుస్థాపన చేశారు. హనుమాన్ నగర్ కాలనీలో వీడిసిసి రోడ్డు పనులకు శంకుస్థాపన అంచనా వ్యయం 53 లక్షలు, మారుతి రోడ్డు నెంబర్ 12 నందు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన సుమారు 60 లక్షలు వ్యయం, ఫణిగిరి కాలనీలో విడిసిసి రోడ్డు పనులకు అంచనా వ్యయం 33 లక్షలు రూపాయలతో వివిధ కాలనీలలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ నరసింహ గుప్త, డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, తెరాస నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బద్దూరి, వెంకటేశ్వర రెడ్డి, శరత్ చంద్ర, మారుతి కాలనీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, పనిగిరి కాలనీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, హనుమాన్ నగర్ కాలనీ సభ్యులు కిషన్, జ్యోతి, చైతన్యపురి కాలనీ అధ్యక్షుడు మూర్తి, నరేందర్ రెడ్డి, శిల్ప, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



- ఎమ్మెల్సీ బొగ్గరపు దాయనంద్ గుప్త
- బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వజ్రప్రకాష్ గౌడ్

**ఎల్బీనగర్ :** ప్రపంచ ప్రసిద్ధి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ 13వ జయంతి సందర్భంగా కొత్తపేట డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్త , ఎల్బీనగర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వజ్ర ప్రకాష్ గౌడ్ పాల్గొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో కీలకమైన సిద్ధాంతాలను ప్రతిపాదించిన శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం వారికిచ్చే ఘనమైన నివాళి అని కొనియాడారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది అని అన్నారు.

## బాల్కొండ లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



బాల్కొండ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో గురువారం ప్రిన్సిపల్ వాణి ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర నిపుణులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు గణిత శాస్త్రం యొక్క బోధన పద్ధతులను ఎగ్జిబిషన్ లాగా నిర్వహించడం, నాటకం ,డ్యాన్స్ ,వ్యాసాలు పోటీలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వాణి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ వాణి మాట్లాడుతూ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ యొక్క మ్యాజికల్ నంబర్లు విషయాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఉపాధ్యాయురాలు సోనీ మాట్లాడుతూ గణిత శాస్త్ర నిపుణులు శ్రీనివాస రామానుజన్ 32 సంవత్సరాల లో తన పట్టుదలతో గణిత శాస్త్రంలో సాధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. పరీక్షలలో భయపడకుండా ధైర్యంగా గణిత శాస్త్రం రాయాలని అన్నారు. గణిత శాస్త్రం పై తెలియని ప్రశ్నలకు సమాధానాలు ఉపాధ్యాయుల దగ్గర నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్రం జూనియర్ లెక్చరర్ సోనీ,పీజీటీ జ్యోతి, సంధ్యారాణి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం హైస్కూల్లో గణిత దినోత్సవం..



తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గురువారం గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత శాస్త్ర అంశాలు, ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మా సునీత, మాదినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షున్ని సన్మానం కాంగ్రెస్ జేరిపోతుల రంగన్న గౌడ్ ..



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి సీరోల్ మండలం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు జేరిపోతుల రంగన్న గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భరత్ చందర్ రెడ్డి మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కార్యకర్తలు కలిసి కట్టుగా ఉండి పనిచేయాలని కోరారు. అధిష్టానం సర్వే నిర్వహిస్తుందని టికెటు ఎవరికి వచ్చిన ప్రతి కార్యకర్తలు అందరు కలిసి పనిచేయాలని కోరారు. భరత్ చందర్ రెడ్డి కి డోర్నకల్ నియోజవర్గం లో పరిస్థితులను గురించి వివరించారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని



భారత దేశంలో సుమారు 15 కోట్ల జనాభా గల బంజారా జాతి వారికి ఒక ప్రత్యేకమైన భాష , వేష సంస్కృతి జీవన విధానం కలిగి ఉన్న లంబడ బంజారా గిరిజనుల ఆరాధ్యదైవం బాల బ్రహ్మ చారి శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి ని 15 ఫిబ్రవరి ని సెలవు దినంగా ప్రకటించాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారికి దినేష్ నాయక్ వినతిపత్రాన్ని అందజేశారు.
బంజారా సమాజ అబివృద్ధి కి కృషి చేసిన సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రతి గిరిజన తండాల్లో గిరిజనులు సేవాలాల్ మహరాజ్ వేడుకలు, బోగ్ భాండార్ కార్యక్రమాలను నిర్వహించుకుంటారు అని గురువారం నాడు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారిని కలిసి వినతిపత్రం అందచేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అజయ్ గణేష్ సాయిరాం కిరణ్ ప్రవీణ్ చరణ్ విజయ్ నితీష్ జైరాం లడ్డు వికాస్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com